RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 311 పేజీలు - 04 వెల - 05/- ఆదివారం 21 జూలై 2024

# వ్యక్తిగత దాడులకు రాజకీయ రంగు.!

## -సిఎం చంద్రబాబు నాయుడు.



# జగన్ ది ఫేక్ రాజకీయం..

2లో

-లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ లేదు...పోలీసులూ కఠినంగా ఉండాలి.

-నేరస్తులు రాజకీయ ముసుగులో తప్పులు చేసి తప్పించుకుంటాం అంటే కుదరదు.

-ఉనికి చాటుకోవడానికి జగన్ హింసా రాజకీయాలు అని తప్పుడు ప్రచారం

-తప్పు చేస్తే తప్పించుకోలేం అనే భయం కల్పిస్తాం...లా అండ్ ఆర్డర్ కంటే నాకు ఏదీ ముఖ్యం కాదు : సీఎం

-తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు.

# పవన్ హత్యకు కుట్ర..



## హెచ్చరించిన కేంద్రఇంటెలిజెన్స్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 20:

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా హెూదాలో వ్యవహరిస్తున్నారు.. అయితే తాజాగా ఇప్పుడు పవన్ కళ్యాణ్ పైన ఒక వార్త వినిపిస్తోంది.అదేమిటంటే పవన్ కళ్యాణ్ హత్యకు కుట్ర జరుగుతోందనే విధంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయం విని అభిమానులు కాసింత ఆశ్చర్యపోతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా అభిమానులలో కూడా ఆందోళన కనిపిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయం పైన పవన్ కళ్యాణ్ ను అప్రమత్తంగా ఉండాలి అంటు కేంద్ర నిగా వర్గాల నుంచి సమాచారం రావడం జరిగిందట.

మిగతా 2లో

# వైసీపీని చంద్రబాబు ఆనగదొక్కలేరు.!

-మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.

ఆంధ్రప్రగతి తాడేపల్లి జూలై 20: పార్టీ ఎంపీలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ భేటీ అయ్యారు. పార్లమెంట్‌లో అనుసరించాల్సి వ్యూహంపై చర్చించారు. రాజ్యసభలో సంఖ్యాపరంగా కీలకంగా ఉండటంతో ఏం చేయాలన్న దానిపై దిశానిర్దేశం చేశారు.వినుకొండలో రషీద్ హత్యపై ఢిల్లీలో చేసే ధర్నాపైనా చర్చించారు. పార్లమెంట్ ఆవరణలో ధర్నా చేయాలా?.. లేదంటే బయట చేయాలన్న దానిపై చర్చలు జరిపారు. ప్రధాని, హెూంమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించాలని ధర్నా రోజే కలిసేలా ఏర్పాట్లు చేయాలని ఎంపీలకు సూచనలు చేశారు. ధర్నాను కలిసి వచ్చే పార్టీలను పిలవాలని ఆదేశించారు.రాష్ట్రంలో హత్యలు, దాడులు, ఇతర హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలని అన్నారు. 15 సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు ఆశించినట్టుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అణగదొక్కలేరని అన్నారు. జరుగుతున్న ఘటనలు ప్రజల్లో మరింత ఆగ్రహానికి దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి పాలనకు డిమండ్ చేయాలని



అన్నారు. చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికల పంపాలని.. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్ట పడదని అన్నారు. నేడు అసెంబ్లీ సమావేశాల్లో నిరస తెలుపుతాం అని అన్నారు. మంగళవారం నాటికి ఢిల్లీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్యమైన నాయకులు వస్తారని చెప్పారు. బుధవారం నాడు నిరసన తెలుపుతాం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగిన దారుణాలన్నింటినీ కూడా దేశ ప్రజలకు చూపుతాం.. ఈ విషయంలో మనతో కలిసి వచ్చే పార్టీలను కూడా కలుపుకుపోవాలని అన్నారు. జరిగిన ఘటనలపై అందరూ గళమెత్తాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

## అసెంబ్లీ సమావేశాలకు డుమ్మా కొట్టేందుకు

# జగన్ ఢిల్లీ నాటకం.!

-వినుకొండ పర్యటనలో మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎన్డీఏ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-జగన్ రెడ్డి పాలనలో ప్రజావేదిక కూల్చినప్పుడే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాల్సి ఉండేదని, శాసనసభ సమావేశాలకు రాకుండా ఉండేందుకే నాటకాలు ఆడుతున్నారని నాగబాబు ఎద్దేవా చేశారు.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 20:
రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలన్న మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజావేదిక కూల్చినప్పుడే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాల్సి ఉండేదని, రెండు రోజుల్లో ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాలకు రాకుండా ఎగ్గొట్టడానికే జగన్ ఢిల్లీ వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. రషీద్ హత్యపై జగన్ శవ రాజకీయాలు చేయటం ఆపాలని హితవు పలికారు.2019లో వైఎస్సార్సీపీ గెలిపిస్తే ప్రజల్ని వేధించారని, ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు నెలలు కాకముందే విమర్శలు చేస్తున్నారని నాగబాబు తప్పుబట్టారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంత దుర్మార్గ పాలన జగన్ హయాంలో జరిగిందని ఆరోపించారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య, డాక్టర్ సుధాకర్?ను పిచ్చోడిని చేసి రోడ్డుపై కొట్టిన ఘటన, పదో తరగతి విద్యార్థిని పెట్రోల్ పోసి కాల్చి చంపిన ఉదంతాలపై జగన్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం ద్వారా ప్రజల ఆస్తులు కాజేయాలని చూశారని కానీ జగన్ మరోసారి రాకుండా చేసి ప్రజలు తమని తాము కాపాడుకున్నారని వ్యాఖ్యానించారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్ ల బదిలీలు.

## . 62 మందికి పోస్టింగ్.!





ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 20:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి ఐఏఎస్లను బదిలీ చేసింది. ఏకంగా 62 మంది ఐఏఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం చేస్తూ నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు ఐఏఎస్ల బదిలీపై శనివారం రాత్రి ఏపీ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, కమిషనర్గా ఎం.వి.శేషగిరి, హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్శాఖ కమిషనర్గా రేఖారాణి, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్గా చేవూరి హరికిరణ్ నియమితులయ్యారు. మైనార్టీ సంక్షేమశాఖ కమిషనర్గా సీహెచ్. శ్రీదత్ను నియమించిన ప్రభుత్వం, ఆయనకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు.

మిగతా 2లో

# ఓ తండ్రి లాగా ఏం కావాలన్నా చేశా..

## విజయసాయిరెడ్డి

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 20:
ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతికి.. విజయసాయిరెడ్డితో అక్రమ సంబంధం ఉందని.. ఆమె (మాజీ) భర్త మదన్ మోహన్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.ఈ ఆరోపణలపై శాంతితో పాటు విజయసాయిరెడ్డి కూడా రియాక్ట్ అయ్యారు. మరోపక్క శాంతి భర్త మదన్ మోహన్ వరుసగా ప్రెస్ మీట్ లు పెడుతూ డీ.ఎన్.ఏ. టెస్ట్ డిమాండ్ తెరపైకి తెచ్చారు.ఇందులో భాగంగా... విజయసాయిరెడ్డి డీ.ఎన్.ఏ. టెస్ట్ కు రావాల్సిందే అని, ఆ బిడ్డకు తండ్రి ఎవరో తెలియాల్సిందే అని.. సాయిరెడ్డిది తప్పులేదని తెలిస్తే అందరిముందూ సాష్టాంగ నమస్కారం చేసి, క్షమాపణలు చెబుతానని మదన్ మోహన్ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వ్యవహారం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఈ నేపథ్యంలో మరోసారి వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు.అవును... విజయసాయిరెడ్డి – శాంతి – మదన్ మోహన్ వ్యవహారంపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే.



ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డి మరోసారి స్పందించారు. ఇందులో భాగంగా... అవాస్తవాలు ప్రసారం చేస్తున్న కొన్ని టీవీ ఛానళ్లు, వాటి ముసుగులో చలామణి అవుతున్న కొన్ని సక్తులకు సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.కానీ... ప్రజాప్రతినిధిగా ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవసరం మాత్రం ఉందని తెలిపారు. ఈ క్రమంలోనే.. శాంతి కళింగిరిని 2020 సంవత్సరంలో ఏసీ ఎండోమెంట్స్ అధికారిగా వైజాగ్ సీతమ్మధార ఆఫీసులో మొట్టమొదటగా మీట్ అయినప్పటి నుంచి ఇప్పటివరకూ కూతురుగానే భావించినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. ఇదే సమయంలో ఓ తండ్రిలాగానే ఆమెకు ఏ సహాయం కావాలన్నా చేసినట్లు చెప్పారు.ఈ క్రమంలోనే ఆమెకు కొడుకు పుట్టాడని చెబితే వెళ్లి పరామర్శించినట్లు.. తాడేపల్లి ఇంటికి తీసుకొస్తే ఆశీర్వదించినట్లు తెలిపారు. ఈ సమయంలోనే... తనకు ఏ పరాయి మహిళతోనూ అనైతిక / అక్రమ సంబంధాలు లేవని చెప్పిన విజయసాయిరెడ్డి.. తాను నమ్మిన దేవదేవులు శ్రీ శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో కూడా చెప్తానని స్పష్టం చేశారు.

# ఎంత విపత్తు వచ్చినా

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు.!



2లో

-వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచాలన్న నిమ్మల.

-వరద బాధిత ప్రాంతాల్లో రక్షిత భవనాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశం.

-ఏటిగట్ల పటిష్ఠతకు ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచుకోవాలన్న మంత్రి

-రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.

# ఏపీలో భారీగా ఐఏఎస్ ల బదిలీలు..

## ఐఏఎస్ అధికారులు - పోస్టింగ్స్

ఎంవీ శేషగిరి బాబు – స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, కమిషనర్
సీహెచ్ శ్రీదత్ – మైనార్టీ సంక్షేమశాఖ కమిషనర్ (మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అడిషనల్ డ్యూటీ)
రేఖారాణి – హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్శాఖ కమిషనర్
చేవూరి హరికిరణ్ – ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్
మల్లికార్జున – బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ (బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కమిషనర్గా అడిషనల్ డ్యూటీ)
శ్రీకేష్ బాలాజీరావు – ల్యాండ్ సర్వే, సెటిల్మెంట్లు డైరెక్టర్
ప్రసన్న వెంకటేశ్ – సాంఘిక, సంక్షేమశాఖల కార్యదర్శి
జి.సి కిషోర్ కుమార్ – క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్ మిషన్ ఎండీ
గిరీశ్ షా – పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ
కీర్తి చేకూరి – ట్రాన్స్ కో జాయింట్ ఎండీ
ఎం.వేణుగోపాల్రెడ్డి – మహిళ, శిశుసంక్షేమశాఖ డైరెక్టర్
నారపురెడ్డి మౌర్య – తిరుపతి మున్సిపల్ కమిషనర్
నిషాంత్ కుమార్ – ఎక్సైజ్ శాఖ ప్రొహిబిషన్ డైరెక్టర్
దినేష్ కుమార్ – గుంటూరు మున్సిపల్ కమిషనర్
విజయ సునీత – వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్
రామసుందర్రెడ్డి – ఆర్ అండ్ ఆర్ కమిషనర్
తేజ్ భరత్ – కడప మున్సిపల్ కమిషనర్
సంపత్ కుమార్ – విశాఖ మున్సిపల్ కమిషనర్
ధ్యానచంద్ర – విజయవాడ మున్సిపల్ కమిషనర్
కేతన్ గార్గ్ – రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్
అమిలినేని భార్గవతేజ – గుంటూరు జిల్లా జేసీ
హిమాన్ను కోహ్లీ – తూర్పుగోదావరి జేసీ
నిశాంతి – కోనసీమ జిల్లా జేసీ
సూరజ్ ధనుంజయ్ – పల్నాడు జేసీ
గోవిందరావు – కాకినాడ జేసీ
వీరపాండ్యన్ – సెర్ప్ సీఈవో
రవి సుభాష్ – ఎస్పీపీడీసీఎల్ సీఎండీ
కృతికా శుక్లా – ఇంటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్
లక్ష్మీ షా – ఏపీ ఎంఎస్ఐడీసీ ఎండీ (ఎన్టీఆర్ వైద్యసేవ గా అడిషనల్ డ్యూటీ)
మంజీర్ జిలానీ – ఏపీ మార్క్ఫెడ్ ఎండీ (శాప్ ఎండీగా అడిషనల్ డ్యూటీ)
ఎం కృష్ణతేజ – పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్
సూర్యసాయి ప్రవీణ్ చంద్, నవీన్ – సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్లు
ఎం. హరినారాయణ – మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్
ఆదర్శ్ రాజేంద్రన్ – అన్నమయ్య జిల్లా జేసీ
ఫర్మాన్ అహ్మద్ ఖాన్ – శ్రీకాకుళం జేసీ
పి ధాత్రిరెడ్డి – ఏలూరు జేసీ
అభిషేక్ గౌడ – అల్లూరి జిల్లా జేసీ
అదితి సింగ్ – కడప జేసీ
నూరుల్ కమల్ – ఆర్థికశాఖ డిప్యూటీ సెక్రటరీ
నిది మీనా – ఎన్టీఆర్ జిల్లా జేసీ
విష్ణు చరణ్ – నంద్యాల జేసీ
శుభం భన్సాల్ – తిరుపతి జేసీ

# జగన్ ది ఫేక్ రాజకీయం..

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 20:
ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారు. తిరుగులేని మెజారిటీలతో గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి. అభివృద్ధి సంక్షేమం చేసి చూపించాలి. ఇప్పటికే 5 హామీలపై నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం.ఎంపిలకు శాఖలు అప్పగించాం. ప్రతి మూడు నెలలకు ఒక సారి పనితీరుపై సమీక్షిస్తా. ఎన్ని నిధులు తెచ్చారు...కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులు, అనుమతుల విషయంలో మీ పనితీరును సమీక్షిస్తాం

అమరావతి, పోలవరం, జల్ జీవన్ మిషన్ వంటి ప్రాజెక్టుల కోసం కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి.విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు జరిగేలా చూడాలి.విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10 లో ఉన్న ఆస్తుల పంపకాన్ని పూర్తి చేయాలి. ఇప్పటికే దీనిపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు మొదలు పెట్టాం. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్టులు అన్నీ 2014 నుంచి 2019 వరకు వేగంగా పూర్తి అయ్యాయి. కానీ జగన్ అన్నింటినీ రివర్స్ చేశాడు. నాడు మంజూరు చేసిన పెట్రోలియం యూనివర్సిటీని విశాఖలో ఏర్పాటు చేయాలి. అవసరం అయిన నిధులు తెచ్చి కార్యకలాపాలు ప్రారంభించాలి. కడప ఉక్కు పైనా కేంద్రంతో చర్చలు జరపాల్సి ఉంది.
విశాఖ స్టీల్ విషయంలో తప్పుడు ప్రచారాలకు చెక్ పెట్టాలి. ప్లాంట్ ను సమర్థవంతంగా నడిపేందుకు చర్యలు తీసుకునేలా కేంద్రంతో మాట్లాడాలి. రాష్ట్ర ప్రభుత్వం తరపున మైన్స్ ను కేటాయించే అంశాన్ని పరిశీలించాలి. రాజధాని అమరావతితో పాటు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు తేవాలి. ప్రకాశం జిల్లాకు కూడా వెనుకబడిన జిల్లా కింద నిధులు తేవాలి. వెనుకబడిన జిల్లాలకు మైక్రో ఇరిగేషన్ కు 90 శాతం సబ్సిడీని కేంద్రం నుంచి సాధించాలి. ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక రాయితీలు కూడా సాధించాలి. విశాఖలో రైల్వే జోన్ కు అవసరం అయిన భూములు వెంటనే కేటాయించే ప్రక్రియపూర్తి చేయాలి.నడికుడి కాళహస్తి రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలి. భూసేకరణ సమస్యను పరిష్కరించాలి. కోటిపల్లి- నర్సాపురం రైల్వే ప్రాజెక్టుకు భూ సేకరణ జరగలేదు. దీన్ని కేంద్రంతో మాట్లాడి ముందుకు తీసుకువెళ్లాలి.నేషనల్ హైవేస్ పైనా ఎంపిలు ఫోకస్ పెట్టాలి. అమరావతి %-% అనంతపురం, రాజధాని ఔటర్ రింగ్ రోడ్డ్ ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి.ట్రైబల్ యూనివర్సిటీ కొత్త వలసలోనే ఏర్పాటవుతుంది. ఎప్పుడో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది.

ఒకే గొడుగు కింద హైవేలు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక పార్కులు తీసుకురావాలి.
ప్రతి నిముషం, ప్రతి రోజూ ముఖ్యమే అనే విధంగా ఎంపిలు పనిచేయాలి. ఆ స్థాయిలో మీరు చొరవ చూపితే రాష్ట్రానికి అంత త్వరగా మంచి జరుగుతుంది. 2029లో కూడా పార్టీ గెలవడానికి మనం నేటి నుంచే అడుగులు వేయాలి. ప్రజలకు అవసరం అయిన మంచి పనులు చేసుకుంటూ పోవాలి. ప్రజలకు మంచి చేసే విషయంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకూడదు.పార్టీ, ప్రభుత్వం మధ్య అనుసంధానం ఉండాలి.వారంలో ప్రతి మంత్రి, ఎంపీ ఒక రోజు పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు తీసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. జిల్లాలకు వెళ్లినప్పుడు కూడా మంత్రులు తప్పకుండా పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ఎన్డీఏ నేతలతో సమావేశమవ్వాలి. కార్యకర్తలకు అండగా నిలవాలి....వారికి తగు సాయం చేయాలి.నేను అందుకే 1995 పాలన అని మళ్లీ చెపుతున్నాను. రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి.పబ్లిక్ పాలసీలతో దేశ గమనం మార్చవచ్చు. ప్రజల తలరాతలు మార్చవచ్చు అని నాడు చేసి చూపించాం. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే.... భారతీయులు 1.19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ. విభజన కష్టాలు అధికమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20 నుంచి 30 ఏళ్లు వెనక్కు తీసుకువెళ్లాడు.రాష్ట్రంలో నేడు ప్రభుత్వ అత్యవసర ఖర్చులకూ నిధులు లేవు...అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టాడు. పిఎఫ్ వంటి ఉద్యోగుల సొమ్మునూ ఇతర విభాగాలకు తరలించాడు. వాళ్లు దాచుకున్న సొమ్మును లాగేశారు.రాష్ట్రంలో 1.75 లక్షల ఎకరాల భూమిని కొట్టేశారు. 5 ఏళ్లలో రూ.40 వేల కోట్ల విలువైన భూములు మింగేశారు.మద్యం పాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ హస్తగతం చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం, జగన్ చేసిన పనులు చూస్తుంటే తీవ్ర వాదులు, ఉగ్రవాదులు కాస్త బెటర్ ఏమో అనిపిస్తుంది. ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా తిరస్కరించిన తరువాత కూడా జగన్ ప్రవర్తనలో మార్పు రాలేదు. ఉనికి చాటుకోవడానికి జగన్ హింసా రాజకీయాలు అని మనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఫేక్ పాలిటిక్స్ నే నమ్ముకున్నాడు.
లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడేది లేదు...పోలీసులు కూడా కఠినంగా ఉండాలి
జగన్ బెదిరింపులకు భయపడేది లేదు..కుట్రలను సాగనిచ్చేది లేదు. తప్పుడు ప్రచారంతో మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడు.
వినుకొండ హత్య అత్యంత కిరాతకం. నిందితులను వదిలేది లేదు. వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు కూడా జగన్ రాజకీయ రంగు వేస్తున్నాడు.హతుడు, నిందితుడి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయని స్వయంగా ఆ పార్టీ నేతలే అంగీకరించారు.పోలీసుల విచారణలో కూడా ఇదే విషయం స్పష్టం అయ్యింది....అయినా వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోంది.
గత 5 ఏళ్లు వ్యవస్థలు అన్నీ ధ్వంసం అయ్యాయి. అదుపులేని గంజాయి, మద్యం, డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో క్రైం రేటు పెరిగింది. దీన్ని త్వరలో పూర్తిగా కంట్రోల్ చేస్తాం. టీడీపీ అంటేనే బెస్ట్ లా అండ్ ఆర్డర్ అని అంతా భావిస్తారు. ఈ బ్రాండ్ ను దెబ్బతీయడానికి ఎవరు ప్రయత్నించినా సహించేది లేదు. రాష్ట్రంలో ఏ రకమైన హింసను అనుమతించేది లేదు. లా అండ్ ఆర్డర్ విషయంలో చాలా కఠినంగా ఉంటాం.
నేరస్తులు రాజకీయ ముసుగులో తప్పులు చేసి తప్పించుకోవాలని చూస్తే కుదరదు. ఇకపై నేరస్తులు ఆటలు ఏమాత్రం సాగనివ్వం
నాకు లా అండ్ ఆర్డర్ కంటే ఏదీ ముఖ్యంకాదు. పోలీసులు కూడా కూడా నేరం జరిగిన వెంటనే చర్యలకు దిగాలి.

### తప్పు చేస్తే శిక్ష తప్పదు అనే భయం నేరస్తుల్లో కలిగిస్తాం.


మత ఘర్షణలు, ఫ్యాక్షన్, నక్సలిజం, రౌడీయిజాన్ని కంట్రోల్ చేసిన చరిత్ర మనది. తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు. కానీ మనం అప్రమత్తంగా ఉండాలి. మనందరిపైనా కేసులు పెట్టారు. జైలుకు వెళ్లాం. అందరికీ కోపం, కసి ఉంది. కానీ కక్ష తీర్చుకునే తీరు వద్దు.దాడులకు పాల్పడితే ఎవరినైనా వదిలేది లేదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే మాత్రం అంగీకరించను.నేరస్తులను పట్టుకోవడంలో, విచారణలో ఆలస్యం జరిగితే నేను స్వయంగా విచారణకు వస్తాను. ఇందులో అనుమానం లేదు.హింస వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించేది లేదు. రాష్ట్రంలో హింస అనేది కనిపించకూడదు. రౌడీలు, నేరస్తులను హెచ్చరిస్తున్నా.....ప్రభుత్వం మారింది. తీరుమార్చుకోకపోతే కష్టం అని నేరగాళ్లు తెలుసుకోవాలి. మహిళలపై అఘాయిత్యాల విషయంలో తీసుకునే చర్యలు చూసి నేరం చెయ్యాలంటేనే భయపడే పరిస్థితి తీసుకువస్తాం.

# సౌదీలో తెలుగు వ్యక్తి దీనగాధకు స్పందించిన మంత్రి లోకేష్.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 20:
ఇతర దేశాలకు వెళితే మంచిగా సంపాదించొచ్చు.. కుటుంబాన్ని మంచిగా చూసుకోవచ్చు.. అని ఎన్నో కలలతో దేశం కాని దేశం వెళితే.. అక్కడ పరిస్థితులు వేరేలా ఉంటున్నాయి.ఇక్కడ ఏజెంట్లు చెప్పేది ఒకటి.. అక్కడ జరిగేది మరొకటి.. ఇలా ఏజెంట్ల చేతుల్లో మోసపోయి గల్ఫ్ లేదా ఇతర దేశాలకు వెళ్లిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ గోడును సోషల్ మీడియా వేదికగా వెళ్లబోసుకుంటూ ఎలాగైనా స్వదేశానికి తీసుకురావాలంటూ ప్రాధేయపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే ఇలాంటి ఘటనలు చాలానే వెలుగులోకి వచ్చాయి.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన చాలామంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా.. ఏపీకి చెందిన సరెల్ల వీరేంద్రకుమార్ అనే వ్యక్తి వీడియో ద్వారా తన దీన స్థితిని, సౌదీలో తాను పడుతున్న కష్టాలను వివరించాడు. తాను ఓ ఏజెంట్ చేతిలో మోసపోయానని.. ఖతర్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. సౌదీ అరేబియా తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నెల 10న ఖాతర్ వెళ్లానని.. అక్కడి నుంచి 11వ తేదీన సౌదీ అరేబియా తీసుకెళ్లి ఒంటెలు ఉన్న ఎడారిలో పడేశారంటూ పేర్కొన్నాడు.. ఇక్కడ దుర్భర జీవితం గడుపుతున్నాని.. తనకు రక్త వాంతులు అవుతున్నాయని.. చనిపోయేలా ఉన్నానంటూ వాపోయాడు. తనను రక్షించాలంటూ ఎక్స్ వేదికగా వేడుకున్నాడు. ఈ మేరకు వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేశాడు.స్పందించిన మంత్రి నారా లోకేశ్.. ఏమన్నారంటే..ఈ వీడియోను చూసిన ఏపీ మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. బాధితునికి భరోసా ఇస్తూ నారా లోకేష్ రీట్వీట్ చేశారు. వీరేంద్రా ధైర్యంగా ఉండు.. స్వస్థలానికి క్షేమంగా తీసుకొచ్చే బాధ్యత నాది.. అంటూ ట్విట్టర్ వేదికగా నారా లోకేష్ హామీ ఇచ్చారు.ఇటీవల కూడా కువైట్లో ఒక ఏజెంట్ చేతిలో మోసపోయి దుర్భర జీవితం అనుభవిస్తున్న ఓ తెలుగు కార్మికుని దీన గాధను గుర్తించిన మంత్రి నారా లోకేష్.. ఏపీకి తీసుకువస్తామని హామీనిచ్చారు.కాగా.. ఇలాంటి ఘటనలపై వెంటనే స్పందిస్తూ.. నేనున్నానంటూ హామీనిస్తున్న నారా లోకేష్ ను నెటిజన్లు అభినందిస్తున్నారు.

# సినీనటి శ్రీ రెడ్డి పై కర్నూల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు



ఆంధ్ర ప్రగతి కర్నూలు జూలై 20: సినీ నటి శ్రీ రెడ్డిపై కర్నూలు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్లో ఆమెపై టీడీపీ బీసీ నేత రాజు యాదవ్ ఫిర్యాదు చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితను శ్రీ రెడ్డి అసభ్య పదజాలంతో దూషిస్తోందని రాజు యాదవ్ ఫిర్యాదు చేశారు.
సామాజిక మాధ్యమాల వేదికగా శ్రీరెడ్డి ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని చెప్పారు. శ్రీరెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఏపీ ఎన్నికల ముందు శ్రీరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈ కేసు నమోదైంది.టీడీపీ నేతలను కించపరిచేలా శ్రీరెడ్డి మాట్లాడుతున్నారని రాజు యాదవ్ మీడియాకు తెలిపారు. ఆమె తీరు సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరెడ్డిని చూసి ఇంకొందరూ నేర్చుకునే అవకాశం ఉందని చెప్పారు. శ్రీరెడ్డిని అరెస్ట్ చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, శ్రీరెడ్డి అప్పట్లో టాలీవుడ్ నటులపై కూడా తీవ్ర ఆరోపణలు చేసి కలకలం రేపిన విషయం తెలిసిందే.

**శ్రీరెడ్డి స్పందన:** కేసులపై శ్రీరెడ్డి స్పందించింది. 'కడప, హైదరాబాద్, కర్నూల్లో నా మీద కేసులంట.. ఎంజాయ్ టీడీపీ బ్యాచెస్' అంటూ శ్రీరెడ్డి ఫేస్ బుక్లో పోస్ట్ చేసింది.

# పవన్ హత్యకు కుట్ర..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు ఈ సూచన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్కసారిగా కలకలం రేపుతోంది.. కేంద్ర ఇంటెలిజెన్స్ లోని కొంతమంది మాట్లాడినప్పుడు లేదా రెగ్యులర్ గా ట్రాకింగ్ లో కొన్ని విషయాలు వెలుపడ్డాయని కేంద్ర నిగా వర్గాలు పవన్ కళ్యాణ్ కు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ఇటీవల ప్రధాన మోడీకి చాలా సన్నిహితుడుగా మారడంతో ఎన్డీఏ కూటమి ఏపీలో కేంద్రంలో అధికారంలోకి రావడానికి కారణమయ్యింది. చాలామంది నరేంద్ర మోడీ వ్యతిరేకుల శక్తుల దృష్టిలో సైతం పవన్ కళ్యాణ్ ఉన్నారా లేదా అనే విషయం తెలియదు కానీ.. పవన్ కళ్యాణ్ ఎక్కువగా హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ ఉంటారు ముఖ్యంగా ఆచార వ్యవహారాలు తప్పకుండా పాటిస్తూ ఉండడం ధర్మరక్షణ పైన అభిప్రాయాలు తెలియజేస్తూ ఉంటారు ఇవన్నీ కూడా మోదీ వ్యతిరేక శక్తులకు నచ్చడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి.
గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో సహా పీకి వేయడంతో పవన్ కళ్యాణ్ పాత్ర చాలా కీలకమని.. ముఖ్యంగా ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ రాజకీయ వివాదాలను సైతం కొంతమంది మావోయిస్టులు తప్పుబట్టి ఒక ప్రకటనను కూడా విడుదల చేయడం జరిగింది. బిజెపి పార్టీతో కలిసి ప్రయాణం చేయడానికి మావోయిస్టులు కూడా వ్యతిరేకంగా ఉన్నారు. మొత్తానికి కారణాలు ఏవైనా కానీ కేంద్ర నిగా వర్గాల నుంచి పవన్ కళ్యాణ్ మాత్రం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఎంత విపత్తు వచ్చినా ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 20:
గత రెండు రోజులుగా ఏపీలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తమయ్యారు. భారీ వర్షాలపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఎంత విపత్తు వచ్చినా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సమర్థవంతంగా ఎదుర్కోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఆదేశాల మేరకు పని చేస్తున్నామని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో మకాం వేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకోవాలని సూచించారు. వరద బాధితులకు బియ్యం, నిత్యావర సరుకులు, గ్యాస్ తదితరాలకు కొరత లేకుండా రెవెన్యూ అధికారులు చూసుకోవాలని చెప్పారు.తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో తుపాను రక్షిత భవనాలను సిద్ధం చేసుకోవాలని, అవసరమైన చోట్ల బోట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. డయేరియా, విష జ్వరాలు, పాము కాటుకు సంబంధించిన మందులను రెడీగా ఉంచుకోవాలని చెప్పారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా వారిని మత్స్యశాఖ అప్రమత్తం చేసిందని తెలిపారు. ఏటిగట్ల పటిష్ఠతకు ఇసుక బస్తాల వంటివాటిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

# ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న సీపీఐ శ్రేణులపై కేసులను ఎత్తివేయండి.!

### -మంత్రి లోకేష్కు సీపీఐ నేతలు రామకృష్ణ, ముప్పాళ్ళ వినతి.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 20:
రాష్ట్రంలో వివిధ ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాల సందర్భంగా గత కాలంలో సీపీఐ, అనుబంధ ప్రజాసంఘాల శ్రేణులపై నమోద్కెన కేసులను తొలగించాలని రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ను, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావులు కోరారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సీపీఐ, అనుబంధ సంఘాల శ్రేణులపై నమోద్కెన కేసుల వివరాలతో కూడిన జాబితాను మంత్రికి అందజేశారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ తప్పనిసరిగా వీటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీపీఐ నేతలకు హామీ ఇచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 21 జూలై 2024

# దేశంలోను,రాష్ట్రంలో అన్ని రోడ్ల ఇరుపక్కల మొక్కలు నాటించే ఏర్పాటు చేయాలి.

## -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



ఆంధ్ర ప్రగతి డోన్ జులై 20: మనిషికి ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ విడుదల చేస్తూ ఆరోగ్యాన్ని అందించడంలో చెట్లు కీలకమైనవి. కాబట్టి చెట్టు లేకపోతే మనిషి భూమిపై జీవించలేడు. చెట్లు అవస్యకత గురించి ప్రజల్లో విశృత అవగాహన కల్పించి మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,

అలాగే మహావృక్షాలను కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిదని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. భూమి బ్రతకాలంటే లక్షన్నర కోట్ల మొక్కలు నాటి మహా వృక్షాలుగా చేయాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో మన దేశంలోను, రాష్ట్రంలోను, జిల్లాల్లోను,మండలాల్లోను, గ్రామాల్లోను చెట్లు లేకపోతే భూమి పై కాలుష్యం పెను ప్రమాదంగా మారుతుందని గాలిలో కార్బన్డయాక్సైడ్ పెరుగుతూ ప్రజల ఆరోగ్యాలకు హానికరమని నిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. కావున దేశంలో అన్ని మెయిన్ రోడ్లు నందు అవకాశం ఉన్నచోట్ల రోడ్డు ఇరుపక్కల చెట్లను నాటే ఏర్పాటు చెయ్యాలని అన్ని వీధులలో ఇంటి దగ్గర చెట్టు వేసుకునే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి ఒక మొక్క ఇచ్చి చెట్లను పెంచే విధంగా అవగాహన కల్పించి వాతావరణ కాలుష్యాన్ని నివారించె విధంగా చేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి వేడుకుంటున్నాను.

మన దేశంలో అనేక నగరాలు కాలుష్య కోరలో చిక్కుకున్నాయి. ఇప్పటికే శాస్త్రవేత్తలు గ్లోబల్ వార్నింగ్ ఇస్తున్నారు.చెట్లు లేకపోతే మానవ మనగడకు ప్రమాదమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. చెట్లు లేకపోతే మనిషి జీవించలేడు అంతేకాకుండా మహా వృక్షాలు ప్రకృతి పర్యావరణ సమతను కాపాడుతాయి. ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయి అంటే భూమిపై ఉన్న చెట్లు తొలగించి అడవులను నాశనం చేయడమే ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. కావున మనదేశంలోని ప్రజల భాగస్వామ్యంతో చెట్లు నాటే కార్యక్రమం చేయించాలి.చెట్ల యొక్క ఆవశ్యకతను వాతావరణ కాలుష్యం గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి లక్షన్నర కోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యాలని వేడుకుంటున్నాను. అలాగే నిప్పుల కొలిమిగా మారుతున్న ఈ భూమిని కొన్ని సందర్భాల్లో అభివృద్ధి పేరుతో పర్యావరణానికి హాని కలిగిస్తు న్నారని కలిగించకుండా చూడాలని వేడుకుంటున్నాను. కావున మనిషికి ప్రాణవాయువైన ఆక్సిజన్ విడుదల చేస్తూ ఆరోగ్యాన్ని అందిస్తున్నటువంటి చెట్లు కీలకమైనవి. కాబట్టి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యంతో చెట్లు పెంచె ప్రణాళికను ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి వేడుకుంటున్నాను.

# మతోన్మాద శక్తులపై నిరంతరం పోరాటం: సిపిఎం



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 20:
మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని నరసింహాయ్య భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసు రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపితో జతకటిన చంద్రబాబు భవిష్యత్తులో ఎంత మేర రానిస్తారో చూడాల్సి ఉందన్నారు. బిజెపి నిర్ణయాల వలన మైనార్టీల నష్టపోతున్నారు అని అన్నారు. తెలుగుదేశం లౌకిక పార్టీ అయితే బిజెపి మతోన్మాద పార్టీ అని పవన్ కళ్యాణ్, బిజెపి ఆర్ఎస్ఎస్ లను సమర్థిస్తున్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీకి ఇబ్బందులు తప్పన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు దాటిందన్నారు. ప్రజలకు ఈ ప్రభుత్వం పై ఆశలు ఎన్నో పెట్టుకున్నారు. సూపర్ సిక్స్ అమలుకై తగిన ప్రణాళికలు ప్రకటించాల్సి ఉందన్నారు. పోలవరం రాజధాని అమరావతి చుట్టూ రాజకీయాలు సాగుతున్నాయి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడమని రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పిస్తే అధిక నిధులు వస్తాయన్నారు. ఎన్డీఏలో భాగస్వామ్యమైన టిడిపి ఈ దిశగా ప్రయత్నించాలి. ప్రతిపక్ష పార్టీగా వైసిపి కేంద్ర పట్ల వైఖరి ఏమిటో చెప్పాలన్నారు. ధరల పెరుగుదల నిరుద్యోగం ఆకలి చావులు దేశంలో పెరిగాయి వీటిపై సిపిఎం పార్టీ నిరంతరం పో రాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలోఎ నాగరాజు ఎం నాగేశ్వరావు పి నరసింహ రైతు సంఘం నాయకులు ఎ రాజశేఖర్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు రణధీర్ శ్రీకాంత్ షేబరా ని రత్నమయ సమాన్న గౌస్ సుధాకర్ జిల్లాలోని సిపిఎం పార్టీ శాఖా కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

# ఉరుసు మహెూత్సవంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 20:
నంద్యాల బంగారు అంగళ్ళ వీధి సమీపంలో గల జమాల్ భాషా దర్గా దగ్గర నందు గల శ్రీశ్రీశ్రీ హజరత్ ఖ్వాజా సయ్యద్ షా తాహీరుల్లాషా హుస్సేన్ ఖాదరి వారి గంధం మరియు ఉరుసు మహెూత్సవంలో పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ఉరుసు మరియు గంధం మహెూత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చాలామంది భక్తులు దర్గాకు విచ్చేస్తున్నారు అన్నారు.ఆ అల్లా దయవల్ల అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందన్నారు అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ ని దర్గా పీఠాధిపతులు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. అనంతరం అక్కడ విచ్చేసిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# మొహరం సందర్భంగా పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 20:
నంద్యాల .. మొహర్రం మాసం సందర్భంగా గోపాల్ నగర్, అలీ నగర్ (రైల్వే స్టేషన్ రోడ్డు నాగుల కట్ట దగ్గర) మరియు గోస్పాడు గ్రామం నందు మౌలాలి స్వామి జియారత్ కార్యక్రమాల్లో పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారికి గోపాల్ నగర్ అలినగర్ వార్డు ప్రజలు మరియు గోస్పాడు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. మొహరం సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలో పలుచోట్ల నిర్వహిస్తున్న ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కులమతాలకు అతీతంగా వచ్చిన ప్రజలను ఆత్మీయంగా పలకరించడం జరిగిందన్నారు. అనంతరం అక్కడ విచ్చేసినటువంటి భక్తులకు ఫిరోజ్ గారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపాల్ నగర్, అలీ నగర్ (రైల్వే స్టేషన్ రోడ్డు నాగుల కట్ట దగ్గర) మరియు గోస్పాడు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ళ తరబడి నెలకొన్న వార్డు సమస్యలన్ని సమూలంగా పరిష్కరిస్తాం.

**-నంద్యాల సలీం నగర్ నందు పర్యటించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 20:
నంద్యాల .. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సలీం నగర్ చాలా తీవ్రంగా నష్టపోయిందని చుక్క వర్షం కురవక పోయిన సలీం నగర్ ఇళ్లల్లోకి మురికి నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు తరుచూ రోగాల బారిన పడుతున్నారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల పట్టణం 35వ వార్డు సలీం నగర్ ప్రియాంక నగర్ నందు వార్డు పర్యటనలో చేపట్టడంతో వార్డు నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బందితో కలిసి వార్డు మొత్తం కలియ తిరిగి ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. సలీం నగర్ వార్డులో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయిందని, కాలువలు సీల్ట్ తో నిండిపోయి మురికి నీరు రోడ్ల పై ప్రవహిస్తుందని, వార్డులో ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోయి కంప చెట్లు పెరిగిపోయి అక్కడ మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు డెంగీ మలేరియా వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. వార్డులో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు రాత్రుళ్ళు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. అదే విధంగా పద్మావతినగర్ రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో బైకు మీద ప్రయాణిస్తున్న వారు క్రింద పడిపోతున్నారని ప్రజలు ఎన్ఎండి ఫిరోజ్ కి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమస్యలన్నిటిని ప్రశాంతంగా విని ఎన్ఎండి ఫిరోజ్ సానుకూలంగా స్పందించి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకోని వచ్చి తప్పక పరిష్కరిస్తామని హామీనివ్వడం జరిగింది . అదే విధంగా ప్రభుత్వ అర్బన్ హెల్త్ సెంటర్ ని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను రోగులు మరియు వైద్య సిబ్బందితో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ఆసుపత్రికి కాంపౌండ్ వాల్, మ్యాన్ హెూల్స్, మెడికల్ వ్యర్థల నిర్వహణ తదితర సమస్యలను అక్కడికక్కడే ప్రభుత్వ అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని కోరారు . ఎన్ఎండి ఫిరోజ్ సమస్యలన్నీ తానే స్వయంగా నేరుగా విని సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీనివ్వడంతో వార్డు ప్రజలు తమ సమస్యలు త్వరలో పరిష్కారం అవ్వబోతున్నాయని సంతోషం వ్యక్తం చేసి ఫిరోజ్ కి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 35వ వార్డు సలీం నగర్ టిడిపి ఇన్చార్జ్ షేక్ నూర్ భాషా , షేక్ సర్దార్ బాషా , రఫీ , అక్బర్ , బాడీ బిల్డర్ నూర్ , ఫారుక్ , మా భాష , ఖదీర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ధివ్యాంగుల సమస్యలపై ప్రజా సంఘాలు అండగా నిలవాలి



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జూలై 20:
సమాజంలో దివ్యాంగులపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలు దాడులు తదితర సమస్యల పట్ల ప్రజాసంఘాల నేతలు అండగా నిలబడాలని జజ్జూరి మరియదాస్ పేర్కొన్నారు.

రైతు సంఘం నేతలను దివ్యాంగ యూనియన్ ప్రతినిధులు కలిసి వికలాంగులపై జరుగుతున్న అగాయిత్యాలపై అండగా నిలబడి ఉద్యమ పోరాటాలలో మీ వంతు ఉద్యమ సహకారం ఉండాలని కోరారు.వికలాంగులపై పెడుతున్నా అక్రమ కేసులు మర్డర్ మానభంగాలు వికలాంగుల పైన జరుగుతున్న అరాచకాలను అరికట్టాలంటే ప్రజా సంఘాలు రైతు సంఘం నాయకులు తమకు మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నేత బొజ్జ దశరథ రామిరెడ్డి గారు వై ఎన్ రెడ్డి బ్రదర్స్ దివ్యాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు మర్యాద తెలిపారు.దివ్యాంగులపై దాడులు గాని ఇతర అఘాయిత్యాలు గాని చోటు చేసుకుంటే ఎక్కడికి అక్కడ ప్రభుత్వాలు స్తంభించిపోయేలా ఉద్యమ పోరాటాలు చేస్తామని జజ్జరి మరియ దాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మరియదాసు నంద్యాల జిల్లా జేఏసీ అధ్యక్షులు దేవరాజు మహిళా అధ్యక్షురాలు శివమ్మపాణ్యం రాజు, బండి ఆత్మకూరు గురు మూర్తి, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్సేన్ గుండె నొప్పి వ్యాధితో చనిపోయినట్లు తెలిపిన పోలీసులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 20:**



నంద్యాల జిల్లా ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముచ్చుమర్రి గ్రామంలో మైనర్ బాలిక పై అత్యాచారం మరియు హత్య కేసు విచారణలో భాగంగా రాబడిన సమాచారం మేరకు ముద్దాయి అయిన హుస్సేన్ ను నంద్యాల టౌన్ శివారులో మసీదుపురం మెట్ట వద్ద అదుపులోకి తీసుకొనీ నందికొట్కూరు కి తీసుకుని వెళ్తుండగా మార్గ మధ్యలో మిడ్తూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తలముడిపి బాట వద్ద ముద్దాయి హుస్సేన్ పోలీస్ జీప్ లో నుండి దూకి పారిపోతుండగా, అతనిని పోలీసులు పట్టుకొనగా, ఆయాసం తో ఎద నొప్పిగా ఉందని చెప్పగా, వెంటనే పోలీసులు ముద్దాయి హుస్సేన్ ను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి మార్గమధ్యమంలో లో చనిపోయాడని నిర్ధారించడం జరిగింది.

పై విషయానికి సంబంధించి మిడుతూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.కర్నూలు జిల్లాకు చెందిన డి.ఎస్.పి స్థాయి అధికారిని దర్యాప్తు అధికారిగా నియమించడం జరిగింది.

ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ గారు శవపంచనామా నిర్వహించడం జరిగింది.చనిపోయిన వ్యక్తి గత కొంతకాలం నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు, శవ పంచనామా సమయంలో బంధువులు మేజిస్ట్రేట్ ముందు చెప్పడం జరిగింది.

కేసు నిష్పక్షపాత దర్యాప్తులో భాగంగా, డాక్టర్ల బృందంతో పోస్టుమార్టం పూర్తి చేయించడం జరిగింది.మొత్తం పోస్టుమార్టం ప్రాసెస్ ను వీడియోగ్రఫీ చేయడం జరిగింది.

చట్ట ప్రకారం అన్ని నియమ నిబంధనలు పాటించి కేసు ను నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నాము.

# బదిలీపై వెళ్తున్నా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి కి ఆత్మీయ వీడ్కోలు

## -పట్టుదల ఉంటే ఎంతటి క్లిష్టమైన పరిస్తుతులనైనా అదిగమించవచ్చు. -ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 20:
2022 సంవత్సరం నందు కొత్తగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుండి సుమారు రెండు సంవత్సరాల నాలుగు నెలలు జిల్లాకు మొదటి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు నంద్యాల పట్టణంలోని సూరజ్ గ్రాండ్ హెూటల్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు బదిలీపై వెళ్తున్న ఎస్పీ గారిని పోలీసు అధికారులు పూలమాలు, పుష్పగుచ్చాలు, షాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ జిల్లా ఏర్పడినప్పటినుండి సరైన వనరులు లేకున్నా జిల్లాలో చాలా సమస్యలు ఉన్న ఎస్పీ రఘువీర్ రెడ్డి చాలా సమర్థవంతంగా కష్టపడి పనిచేశారని గడిచిన ఎన్నికలలో ఎలాంటి గొడవలు అల్లర్లకు (ఆస్తి,ప్రాణ నష్టంకు) తావులేకుండా చాలా సమర్థవంతంగా పనిచేశారని అభినందించారు. మాకు మీ సహాయ సహకారాలు సూచనను



అందించాలని తెలియజేశారు.జిల్లా పోలీసు అదికారులు సిబ్బంది కలిసికట్టుగా పనిచెయ్యాలని ఏ చిన్న పొరపాటు జరిగిన అందరికీ చెడ్డపెరు వస్తుంది.కావున చిన్న చిన్న సమస్యలను త్వరగా పరిస్కరించాలని పోలీసు అదికారులకు తెలియజేశారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్నా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 2 సంవత్సరాల 4 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని, మీరు అందించిన సేవలను ఎన్నడు మరువలేనన్నారు.

పట్టుదల ఉంటే ఎంతటి క్లిష్టమైన పరిస్తుతులనైనా అదిగమించవచ్చునని దానికి గడిచిన ఎన్నికలే ఒక నిదర్శనమని నంద్యాల జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలలో ఏ ఎలక్షన్ లలో ఎప్పుడు జరగని విధంగా ఎలాంటి గొడవలు అల్లర్లకు (ఆస్తి,ప్రాణ నష్టంకు) తావులేకుండా రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకునేలా మరియు ఎన్నికల కౌంటింగ్ ముగిసేవరకు జిల్లా పోలీసు అదికారులు సిబ్బంది సమిష్టి కృషి వల్లనే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించగలిగామని స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బి, ఆర్మ్ డ్ రిజర్వు, లా అండ్ ఆర్డరు,ఫింగర్ ప్రింట్స్ బ్యూరో, ఎపిపిలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమర్థవంతంగా పని చేయడం వలనే ఎన్నో క్రియాశీలకమైన కేసులను చేధించగలిగామని, పోక్సో, ఎస్సీ మరియు ఎస్టీ కేసుల్లో కొందరికి శిక్షపడేలా చేయగలిగాము.శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో, క్లిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించడంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పోలీస్ శాఖకు కావలసిన భవన నిర్మాణాన్ని, ఆర్ముడు రిజర్వ్ కార్యాలయాన్ని, మరికొన్ని వనరులను ఏర్పాటు చెయ్యడం జరిగిందని, సిబ్బంది సంక్షేమం కృషి చెయ్యడం జరిగిందన్నారు.ఎలక్షన్ విధులు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, నాటుసారా, గంజాయి నియత్రించేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరి కృషి వల్ల సాధ్యం అయిందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసినందువల్లే ఈ విజయవంతమైన ప్రయాణం సాధ్యమైందన్నారు. దీనికి హెూంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు అని తెలిపారు. జిల్లా వదిలి వెళ్లినప్పటికీ ఎప్పుడు ఏ సాయం కావాలన్నా తన పరిధిలో చేయడానికి సిద్ధంగా ఉంటానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా తో పాటు బదిలీపై వెళ్తున్న ఎస్పి కె.రఘువీర్ రెడ్డి , డీఎస్పీలు జె వి సంతోష్ , వై.శ్రీనివాసరెడ్డి , ఎన్. రవీంద్రనాథ్ రెడ్డి , ఏ. శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారుల విఫలం.!

## -అబ్బి పురం గ్రామ గిరిజన కాలనీ లో మౌలిక వసతులు కల్పించాలని సిపి ఐ డిమాండ్.

ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 20:
మహానంది మండలం అబ్బీ పురం గ్రామ గిరిజన కాలనీ లో మూడు రోజుల నుంచి ఎడతెరపలేని వర్షం కురుస్తున్నందువలన అభ్యపురం గిరిజన కాలనీ మొత్తం నీటిమయంగా మారింది... సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగా నాయుడు మాట్లాడుతూ దశాబ్దాల గడుస్తున్న మౌలిక వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యానికి నిరసిస్తూ న్నారని సిపిఐ పార్టీ.గిరిజన కుటుంబాలతో కలిసి ఆధ్వర్యంలో తిమ్మాపురం లోని ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.. మహానంది మండలం అబ్బిపురం గ్రామ గిరిజ కాలనీ ఏర్పాటయ్యి దశాబ్దాలు గడుస్తున్న మౌలిక వసతులు ఇంటి నిర్మానాలు కల్పించడంలో అధికార పార్టీ




నాయకులు అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్ల పాములు,, తేళ్లు, పురుగులు, కాలనీ ప్రజలతో సహజీవనం చేస్తున్నాయని గత ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకులు కాలనీ ని సందర్శించినట్లు నటించి మోసపూరిత మాటలు మాట్లాడి వెళ్లిపోయినారని కాలనీలో గర్భిణీ స్త్రీలు ఉన్నారని వర్షపు నీరుతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. మహానంది మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల వర్షపు నీరు ఏటు పోలేక గిరిజన కాలనీ మొత్తం మునిగిపోవడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో అధికారులు కాలని ని సందర్శించిన పాపాన పోలేదని కావున వెంటనే అధికారులు కాలనీ సందర్శించి రోడ్ల నిర్మాణము వీధి కాలువలు , వీధిలైట్లు ,ఏర్పాటు చేయకపోవడం కాలనీ గిరిజనల ప్రజల పట్ల అధికారులు అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమని ఇప్పటికైనా అధికారులు గిరిజన కాలనీ సందర్శించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోకలెక్టర్ కార్యాల మీద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిపిఐ పార్టీ నాయకులు హెచ్చరించారు.

# ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కు అభినందన సభ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 20:
దేవ నగర్ లోని మహికిషోర్ ఫౌండేషన్ చైర్మన్ సోమవరపు మహేశ్వరమ్మను ప్రెసిడెంట్ శ్రీ బుల్లారావు ఏపీ ఎస్ సి ఎస్ టి హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ సందర్భంగా మహేశ్వరమ్మ ని పలు సంఘాల వారు అభినందించారు ఈమె సేవలు అభినందనీయమని ఈమె వలన




వెనుకబడిన జాతి అభివృద్ధికి తోడ్పడాలని కోరుకున్నారు. ఈ సభలో డివిఎంసి సఫా ఈ సభ్యులు చిన్నమ్మ బాయికాటి ప్రహల్లాద బిజెపి నంద్యాల అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ కళాకారుల శివరామ రెడ్డి ఏపీ దళిత గిరిజన సమాఖ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వామి నాయక్ రాయలసీమ అధ్యక్షులు మధుబాబు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య, స్వామి నాయక్, బాల నాయక్, యూత్ ప్రెసిడెంట్ అఖిల్ హుసేని హర్ష, వరుణ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భమున శ్రీ బుల్ల రాజారావు కి బాయికాటి ప్రహ్లాద కి చెన్నమ్మ కి చెన్నమ్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తన సేవలు సమాజం అభివృద్ధికి అందిస్తానని తెలిపారు.

# టిడ్కో కాలనీల్లో మౌలిక వసతులు సమకూర్చండి.

## -గృహ నిర్మాణాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేధించండి.
## -హౌసింగ్, టిడ్కో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 20:
నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్ పట్టణాలలోని టిడ్కో కాలనీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి లబ్ధిదారులు ఇళ్లలో చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి టిడ్కో అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో గృహ నిర్మాణాల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బిసి టిడ్కో కాలనీలో 2096 గృహాలు నిర్మించి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసారని... స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లబ్ధిదారులు గృహాలలో చేరేలా చర్యలు చేపట్టాలని టిడ్కో అధికారులను ఆదేశించారు. అయ్యలూరు మెట్ట టిడ్కో కాలనీలలో 2272 గృహాలు నిర్మించారని ఇబ్బందికరంగా ఉన్న త్రాగునీటి సమస్యను



ఆర్డబ్ల్యూఎస్ ద్వారా పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. నందమూరి నగర్ లో 720, డోన్ పట్టణంలో 288 టిడ్కో గృహాలు నిర్మించారని లబ్ధిదారులను ప్రోత్సహించి ఇళ్లలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో 1392 టిడ్కో గృహాలకు గాను 950 మంది లబ్ధిదారులు చేరారని మిగిలిన లబ్ధిదారులు కూడ చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో కాలనీలన్నింటినీ తాను స్వయంగా పర్యవేక్షించి లబ్ధిదారులు చేరేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.318 లే అవుట్ లలో 51,076 ఇళ్ల మంజూరులో 26,445 గృహాలు పూర్తి చేశారని... వంద రోజుల ప్రణాళికలో భాగంగా బేస్మెంట్ స్థాయిలో ఉన్న గ్రహాలను రూఫ్ లెవెల్ కు, రూఫ్ దశలో ఉన్న గృహాలను పూర్తి స్థాయికి తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డిసెంబర్ 31 నాటికి కేటాయించిన 14,899 గృహాల లక్ష్యాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్ ఇంజనీర్లను ఆదేశించారు. ప్రధానమంత్రి గ్రామీణ స్వరాజ్ యోజన కింద సొంత స్థలాలలో చేపట్టిన 12,655 గృహాల నిర్మాణం కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రతిరోజు సమీక్షించి పురోగతిని పరిశీలించాలన్నారు. పీఎం జన్మాన్ కింద గిరిజన ప్రాంతాల్లో నిర్మించే 451 గృహాల నిర్మాణాన్ని కూడా చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు గ్రామీణ ఉపాధి హామీ కూలీలయితే 90 రోజుల పని దినాలు కల్పించాలని ఆమె ఆదేశించారు. గృహాలు నిర్మించుకొనే లబ్ధిదారులకు ఇసుక, సిమెంటు, ఇటుక తదితర మెటీరియల్ సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పేమెంట్ కు సంబంధించిన బిల్లులు కూడా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు.ఈ సమావేశంలో టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, హౌసింగ్ ఈఈ శ్రీహరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి.

## -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 21:
మహానంది మండలంలో ఎడతెరపి లేకుండా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు విద్యుత్ ప్రమాదాలపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మహానంది మండలం గాజులపల్లె సబ్ స్టేషన్ నందు రైతులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ



సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వర్షాకాలంలో రైతన్నలు పొలాల వద్ద తమ స్టార్టర్ డబ్బాలతో పాటు కేబుల్ తీగలను నారుమళ్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రజలు, గృహిణులు బట్టలు ఆరేసే సమయంలో విద్యుత్ తీగలకు, విద్యుత్ స్థంభాలకు దూరంగా ఉండాలని, ప్రజలు పూర్తి అప్రమత్తతతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు, స్తంభాలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు.అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.

# రైతులు మొక్కజొన్న పంటలో జాగ్రత్తలు తీసుకోవాలి.

## -మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 20:
మహానంది మండలంలో మొక్కజొన్న పంటను అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి శనివారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికంగా వర్షాలు కురుస్తున్నందున మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు గమనించడం జరిగిందని,ఇది ఆశించినప్పుడు ఆకుల పైన రంధ్రాలు కనిపిస్తాయని తెలిపారు.మొవ్వ లోపల పురుగు విసర్జన మల పదార్థము కూడా కనిపిస్తూ ఉంటుందని, దీని నివారణకు మొక్కజొన్న విత్తనానికి ఇమిడా క్లోప్రిడ్ అనే మందుతో ఐదు మిల్లీలీటర్లు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు.కత్తెర పురుగు నివారణకు తొలి దశలో, విత్తిన ఏడు నుండి పది రోజుల లోపల పురుగు గుడ్లు నివారణకు, వేప నూనెను ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేయాలన్నారు. ఎకరాకు ఐదు చొప్పున లింగాకర్షక బుట్టలు వాడుట ద్వారా, పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చు అని, పురుగును గమనించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా, ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే



మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అన్నారు.తర్వాత వారం రోజులకు తయోడికార్బ్ అనే మందును 1 గ్రాము ఒక లీటర్ నీటికి లేదా స్పైనిటోరం అనే మందును 0.5 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా క్లోరంటినిలిప్రోల్ అనే మందును 0.4 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా స్పైనో సాడ్ అనే మందును 0.3 మి. లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 10 కిలోల తవుడు, రెండు కిలోల బెల్లం , రెండు నుండి మూడు లీటర్ల నీరు కలిపి 24 గంటలు పులియబెట్టి,సుడులలో వేసుకునే ముందు 100 గ్రాముల తయోడీకార్బ్ మందుని కలుపుకొని,విషపు ఎరగా తయారు చేసుకుని మొక్క సుడిల్లో వేయడం ద్వారా పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు అని పేర్కొన్నారు.పొలంలో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలని, వర్షాలు ఆగిన తర్వాత, పొలాలు ఆరిన తర్వాత ఎకరానికి 25 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ ఎరువులను పై పాటుగా వేయాలని,మల్టీ-కే లేదా మల్టీ- పీ లేదా 19:19:19 లాంటి పోషకాలను ఆకుల పైన పిచికారి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రీనివాసరెడ్డి, వి ఏ ఎ మధు,తమ్మడపల్లె గ్రామ రైతులు పాల్గొన్నారు.